# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
20-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 18

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




తెలంగాణలో మంత్రి పదవుల కోసం నేతల మధ్య పోరు తారాస్థాయికి చేరింది. కొట్లాటలు, మాటల యుద్ధాలు పక్కనపెట్టేసి ఇప్పుడు ఏకంగా బెదిరింపులకు దిగుతున్నారు. మంత్రి పదవి ఇవ్వకపోతే అంతుచూస్తాం భరతం పడతాం కుర్చీ నుంచి దించేస్తాం అంటూ వార్నింగ్‌లు ఇస్తున్నారు. సీఎం సొంత జిల్లాలో రాజుకున్న ఈ కుంపటి కాంగ్రెస్‌లో మరో రగడకు దారితీస్తోంది.



# బరితెగింపు

## మంత్రి పదవి కోసం దేనికైనా రెడీనా?

## ముఖ్యమంత్రికే బహిరంగ బెదిరింపులు

- పదవుల కోసం దిగజారి రాజకీయాలు
- కాంగ్రెస్‌లో పడిపోయిన రాజకీయ విలువలు!
- సీఎంను కుర్చీ నుంచి దింపుతామని వ్యాఖ్యలు
- రేవంత్ సొంత జిల్లా నుంచే కుంపట్లతో రగడ
- కలకలం సృష్టిస్తున్న రేవంత్ వ్యతిరేక లేఖలు
- మంత్రి పదవి ఇవ్వకుంటే అంతే సంగతులా?
- ముదిరాజ్ అభిమాన సంఘం పేరుతో వార్నింగులు
- లేఖలు రాయించింది మక్తల్ ఎమ్మెల్యేనా?
- వాకిటి శ్రీహరికి రేవంత్ అంటే అంత కోపమా?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ కేబినెట్ విస్తరణ నేతల మధ్య పెద్ద యుద్ధాన్నే తీసుకొస్తోంది. నాకు మంత్రి పదవి కావాలంతే అని నేతలు పోటీ పడుతున్నారు. అంతవరకే అయితే అదో తీరు. కానీ ఇప్పుడు వ్యవహారం మరీ శృతిమించేసింది. మా ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వకపోతే నీ అంతు చూస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. ఆ లేఖ ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచే రావడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారం రెడ్డి వర్సెస్ ముదిరాజ్ అన్నట్టు మారిపోయింది. ముదిరాజ్ వర్గానికి చెందిన

మిగతా 2లో

# కాంగ్రెస్ అరిగోస

## చేసింది చెప్పుకోలేక అగచాట్లు



- పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం
- టి.కాంగ్రెస్‌లో ఎందుకీ గడ్డు పరిస్థితి!
- క్షేత్రస్థాయిలో వ్యతిరేకత పెరుగుతున్నా పట్టించుకోరా?
- ఎస్సీ వర్గీకరణ చేసినా ప్రచారమెందుకు లేదు?
- బీసీలకు 46శాతం రిజర్వేషన్లపై నోరెందుకు మెదపడంలేదు?
- నియోజకవర్గాల్లో సీఎం ఎందుకు తిరగలేకపోతున్నారు?
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గడ్డు పరిస్థితి ఎదురుకానుందా?
- అధికార పార్టీకి ఎదురుదెబ్బలు తప్పవా?
- ప్రతిపక్షాలు ఎలా క్యాష్ చేసుకోబుతున్నాయి?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

మంచి గడప దాటే లోపు, చెడు ఊరంతా చుట్టేసి వస్తుందట. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే పరిస్థితి నెలకొన్నది. చేసిన మంచి పనులు మరుగున పడుతున్నాయి. ప్రజల్లో వ్యతిరేకత మాత్రం రోజురోజుకూ పెరుగుతూ రెట్టింపవుతోంది. దీనికి కారణం చేసిన పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోవడమే.

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు ఇచ్చి, అమలు చేయలేకపోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, అందుకే హామీల అమలు అలస్యమవుతోందని చెబుతున్నారు మంత్రులు. అయితే ప్రజలకు ఇవన్నీ పట్టవు. ఇచ్చిన హామీలు అమలు చేశారా? తమకు లబ్ధి జరిగిందా? అన్నదే కావాలి. ఎందుకంటే హామీల కోసమే బీఆర్ఎస్‌ను పక్కన పెట్టి, కాంగ్రెస్‌ను అందలం ఎక్కించారు ప్రజలు.


మిగతా 2లో

# సమతుల ఆహారం..వ్యాయామం

## ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

## వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.



మిగతా 2లో

అలా అయితే..పార్లమెంట్

# మూసేయాల్సిందే

చట్టాల చేసే సభల ప్రమేయం లేకుండా చేస్తే ఎలా

సుప్రీం తీరుపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబె వ్యాఖ్య





## మద్యం కుంభకోణంతో

# సంబంధం లేదు

## విజయసాయి చరిత్ర బయటపెడతా

## రాజ్‌కసిరెడ్డి ఆడియో విడుదల

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు. మద్యం స్కామ్‌లో సిట్ రెండుసార్లు నోటీ-సులు ఇచ్చింది. దీనిపై న్యాయస్థానానికి వెళ్లాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయరక్షణ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నాను. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు.

మిగతా 2లో

# ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

మిగతా 2లో

# నాన్న లేకున్నా..

# అమ్మ కష్టపడి చదివిస్తోంది

## అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా

## కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం

## భావోద్వేగానికి గురైన హరీష్ రావు

**సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్):** ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు.



# బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

## నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## బీఆర్ఎస్ నేతల మాట వినలేదనే వీఆర్వో వ్యవస్థ రద్దు

## అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## గద్వాల జిల్లాలో ఉద్రిక్తతల మధ్య మంత్రి పర్యటన

నాగర్‌కర్నూల్/గద్వాల: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగు గోడల మధ్య కూర్చొని, నలుగురి స్వార్థం కోసం రూపొందించిన చట్టమే ధరణి అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భూ భూరుతిపై అవగాహన సదస్సులు నిర్వహించారు.







## అలా అయితే..పార్లమెంట్ మూసేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్): రాష్ట్రపతికి గడువు విధించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖాడ్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే వివాదం రేపగా, తాజాగా అత్యున్నత న్యాయస్థానంపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తన అభిప్రాయం వెల్లడించారు. అత్యున్నత న్యాయస్థానమే చట్టాలు చేస్తే పార్లమెంటు భవనాన్ని మూసివేయాల్సిందేనని అన్నారు. సుప్రీం కోర్టు అన్ని పరిమితులు దాటి వ్యవహరిస్తోంది. ప్రతి ఒక్కరూ ప్రతి విషయానికి సుప్రీంకోర్టుకు వెళ్తే ఇక పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు మూసేసుకోవాలని అన్నారు. హోమోసెక్సువాలిటీ పెద్ద నేరమని 377 అధికరణలో ఉంది. ట్రంప్ ప్రభుత్వం కూడా ప్రపంచంలో ఆడ, మగ మాత్రమే ఉన్నట్లు చెప్పింది. హిందువులు, ముస్లిం, బౌద్ధులు, జైనులు, సిక్కులు ఎవరైనా సరే హోమోసెక్స్యువాలిటీని నేరమనే నమ్ముతాయి. అకస్మాత్తుగా ఒకరోజు సుప్రీంకోర్టు ఈ కేసును రద్దు చేసింది. పార్లమెంటుకు మాత్రమే చట్టాలను చేసే హక్కు ఉందని, సుప్రీంకోర్టు చట్టం అర్థాన్ని మాత్రమే వివరించాలని 368వ అధికరణ చెబుతుంది. అత్యున్నత న్యాయస్థానం బిల్లుల సంగతేమిటని రాష్ట్రపతిని, గవర్నర్‌ని ప్రశ్నిస్తోంది. రామమందిరం, కృష్ణ జన్మభూమి, జ్ఞానవాపి కేసులు వచ్చినప్పుడు పేపర్లు చూపించమని మీరు అడుగుతారు. మొఘలులు వచ్చాకే ఆ కట్టడాలన్నీ మసీదులయ్యాయి. పేపర్లు ఎక్కడి నుంచి తేవాలని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్లమెంట్ ఔన్నత్యం దెబ్బతింటోందని, దీనికి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖాన్నాదే బాధ్యతని వ్యాఖ్యనించారు.

# బరితెగింపు

(మొదటి పేజీ తరువాయి)

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాల్సిందే అని పట్టుబడుతున్నారు ఆయన అభిమానులు. శ్రీహరికి మినిస్టర్‌గిరి ఇవ్వకుంటే ఊరుకోమని, భరతం పడతామంటూ ముఖ్యమంత్రితోపాటు మంత్రులను బెదిరిస్తూ లేఖలు రాశారు. ముఖ్యమంత్రి పీఠం నుంచి దించేస్తామని కూడా వార్నింగ్ ఇచ్చారు. ముదిరాజ్ అభిమాన సంఘం పేరుతో ఉన్న ఈ లేఖలు మక్తల్‌లోని కొందరికి పోస్టుల ద్వారా చేరాయి. దీంతో జిల్లా కాంగ్రెస్‌లో రాజకీయం వేడెక్కింది.మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అనుచరులు మాత్రం... ఆ లేఖలతో తమకు ఎలాంటి సంబంధం లేదంటున్నారు. కొంతమంది కావాలనే.. గందరగోళం సృష్టిస్తున్నారని చెప్తున్నారు. లేఖ రాసిన వారిపై కేసులు కూడా పెడతామంటున్నారు ఎమ్మెల్యే అనుచరులు. ఎమ్మెల్యే అనుచరులు కాకపోతే ఆ లేఖలు ఎవరు రాసుంటారు? ఆ అవసరం ఎవరికి ఉంటుంది? ఎమ్మెల్యే వర్గీయులు కాకపోతే ఇంకెవరు? అన్న ప్రశ్నలు మక్తల్ నియోజకవర్గంలో మారుమోగుతున్నాయి. ఏది ఏమైనా ముదిరాజ్ అభిమాన సంఘం పేరుతో వచ్చిన ఈ లేఖలతో నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. రాసింది ఎవరో రాయించింది ఎవరో తేల్చే పనిలో ఉంది కాంగ్రెస్ అధిష్టానం.

## సమతుల ఆహారం..వ్యాయామం

వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది‘ అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈనెల 22న విడుదల చేయనున్నట్లు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విద్యాభ వన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ ఫలితాలను విడుదల చేస్తారు.కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరు కానున్నారు. విద్యార్థులు/తల్లి దండ్రులు ఫలితాల కోసం బోర్డు అధికారిక వెబ్‌సైట్ ట%స్త్రఎఅవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% ద్వారా ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఐవీఆర్ పోర్టల్ 9240205555 ఫోన్‌నంబర్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

## నాన్న లేకున్నా.. అమ్మ కష్టపడి చదివిస్తోంది

తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.

అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అరిగోస

(మొదటి పేజీ తరువాయి)

ఈ కారణంగానే రేవంత్ సర్కార్‌పై గ్రామస్థాయి నుంచి వ్యతిరేకత పెరుగుతోంది. ఇది కాంగ్రెస్‌కు గడ్డుపరిస్థితే.ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంది. కొన్ని వర్గాలకు మంచి కూడా చేసింది. దేశంలో ఎవరూ చేయని విధంగా ఎస్సీ వర్గీకరణ చేసింది. ఇది చాలా పెద్ద విషయం. ఎస్సీ వర్గీకరణను సరిగా ప్రచారం చేసుకుని ఉంటే మంచి మైలేజ్ వచ్చేది. కానీ ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఇక బీసీ కులగణన కూడా కీలక నిర్ణయమే. బీసీలకు 46శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసింది రేవంత్ సర్కార్. బిల్లును చట్టం చేసేందుకు కేంద్రంతో పోరాడుతోంది. ఈ విషయాన్ని కూడా క్యాష్ చేసుకోలేకపోతున్నారు. పైగా ప్రతిపక్షాలు చేసే విమర్శలు ఎక్కువగా ప్రచారంలో ఉంటున్నాయి. రాజకీయ లబ్ది కోసం చేశామంటే చేశామని చెప్పి కేంద్రంపై నెట్టేసి, చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారంటూ విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. విపక్షాల వాదన ప్రజల్లోకి బలంగా వెళ్తోంది గానీ కాంగ్రెస్ వాదనలు మాత్రం చేరడంలేదు. దీంతో మంచి మరుగునపడి, వ్యతిరేకత పెరుగుతోందంటున్నారు విశ్లేషకులు. హెచ్‌సీయూ భూముల విషయంలో కూడా కాంగ్రెస్ తీరును అన్ని వర్గాలు తప్పుబట్టాయి. సుప్రీంకోర్టు వరకు వెళ్లి కొట్లాడి తెచ్చుకున్న కంచ గచ్చిబౌలి భూమి విషయంలోనూ ప్రభుత్వం తన వాదన గట్టిగా వినిపించలేకపోయింది. వారి ప్రభుత్వంలోని కొందరు అధికారులే దీన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ పరిస్థితి ఇలానే ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కే పరిస్థితి ఉండదు. పైగా అధికారంలో ఉన్న పార్టీ ఓడిపోయిందంటే ప్రజల్లో ప్రభుత్వం చులకన అయిపోతుంది. ప్రతిపక్షాల బలం రెట్టింపు అవుతుంది. ఈ భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను కూడా వాయిదా వేస్తూ వస్తోంది. కాంగ్రెస్ పరిస్థితి మారాలన్నా, ప్రజల్లో వ్యతిరేకత తగ్గాలన్నా వాయిస్ బలంగా వినిపించాలి. అందుకు ముఖ్యమంత్రి రంగంలోకి దిగాలి. నడుం బిగించి నియోజకవర్గాల్లో తిరగాలి. రేవంత్‌రెడ్డి ఇప్పుడు అదే ప్లాన్‌లో ఉన్నారు. మే ఒకటవ తేదీ నుంచి నియోజకవర్గాల పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇది ఎంత వరకు వర్కవుట్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీ మైలేజ్ ఎంత వరకు పెంచుతుందో చూడాలి.

## బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు చెప్పినట్లు చేయలేదని వీఆర్వో వ్యవస్థనే రద్దు చేశారని ఆరోపించారు.ఎప్పుడైనా, ఏ నియోజకవర్గంలోనైనా ధరణిపై సమావేశం పెట్టారా? అన్ని ప్రశ్నించారు. ఒకవేళ సమావేశం పెట్టి ఉంటే నాయకుల వీపులు చింతపండయ్యేవని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, వారి బంధువుల కోసమే ధరణి తెచ్చారని ఆరోపించారు. ధరణిలో రాత్రికి రాత్రే భూ యజమానుల పేర్లు మారిపోయేవని తెలిపారు. అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి చట్టం తెచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణమోహన్‌రెడ్డి ఏ పార్టీ..?**

గద్వాల జిల్లా ధరూరు మండలంలో మంత్రి పర్యటన ఉద్రిక్తతలు, అలకల మధ్య సాగింది. అవగాహన సదస్సు పూర్తిగా అధికారిక కార్యక్రమం కావడంతో అధికారులు ప్రొటోకాల్ పాటించారు. దీంతో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సభా వేదికపైకి రాకుండా దూరంగా ఉండిపోయారు. దీంతో వారి అనుచరులు ఆందోళనకు దిగారు. కాసేపు అక్కడే వేచి చూసిన సంపత్‌కుమార్ వేదికపైకి పిలవకపోవడంతో సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.సరిత అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ నాయకురాలిని ఇలా అవమానించడం ఏంటని మండిపడ్డారు. లోక్‌సభ సభ్యుడు మల్లురవితో వాగ్వివాదానికి దిగారు. దీంతో ఆయన వారిని సముదాయించారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా సరిత, సంపత్‌కుమార్ వర్గీయులు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందినట్లు చెబుతున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో సభాముఖంగా ప్రకటించాలని నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు సభా ప్రాంగణానికి దూరంగా తీసుకెళ్లారు. హెలిప్యాడ్‌లో మంటలు: మంత్రి పొంగులేటి పర్యటనలో చిన్న అపశ్రుతి చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ల్యాండింగ్ సిగ్నల్ కోసం స్మోక్ ఫైర్ చేసిన సమయంలో కింద ఉన్న ఎండు గడ్డికి మంటలు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. దీంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## మద్యం కుంభకోణంతో సంబంధం లేదు




నా న్యాయపోరాటం పూర్తయిన తర్వాత మీడియాను పిలిపించి.. ఆయన చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ఆడియోలో పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి.. ఎట్టకేలకు స్పందించాడు. అయితే, ప్రత్యక్షంగా కాకుండా.. ఓ ఆడియో సందేశం పంపి సంచలనానికి తెరలేపాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ- ఇచ్చాడు. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ జయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన కామెంట్స్ చేశాడు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

### ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు.

GHMC hmda Growing Global TS-bPASS



MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
తెలంగాణ
ఆదివారం
20-4-2025


# చర్యలు అందరిపైనా..తనపైనేనా

## మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు.


# ధరణి లోపాలను సరిదిద్దిన భూభారతి: కడియం

**జనగామ, (క్రైమ్ మిర్రర్):** రైతుల భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధరణిలోని లోపాలను భూ భారతి ద్వారా సవరించవచ్చ న్నారు. ధరణిలో పేర్లు తప్పు పడినా.. ఏ రకమైన సమస్య ఉన్నా సవరించుకునే అవకాశం లేదన్నారు. సాదాబైనామాలకు కూడా ధరణిలో పరిష్కారం లభించలేదన్నారు.భూ భారతిలో సమస్యలకు పరిష్కారం ఉంది.. అధికారులు మనసుపెట్టి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతులకు బ్రహ్మాండంగా అవగాహన ఉంది కానీ అధికారులనే ట్రైన్ చేయాలని ఎమ్మెల్యే కడియం అన్నారు. రైతులకు బెటర్ సర్వీసెస్ ఇచ్చే ప్రయత్నం చేయాలి కానీ సమస్య పరిష్కారం కాదని తిరిగి పంపించవద్దన్నారు. ఒకప్పుడు కలెక్టర్ మాట అంటే సొల్యూషన్ వచ్చేది... సీఎం కంటే పవర్ ఫుల్ ఉండేది..ఇప్పుడు ఆ వ్యవస్థ కూడా డైల్యూట్ అయిందన్నారు. భూ భారతి ద్వారా సమస్యలు తీరే అవకాశం ఉండడంతో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు కడియం.

# అమాయక యువతులతో వ్యభిచారం

## గుట్టురట్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.





# అభివృద్ధిలో ప్రపంతో తెలంగాణ పోటీ

- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

## ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత.. మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య



కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

## కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

# సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

- మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
- ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
- సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి


**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.



# మంత్రులకు తప్పిన ప్రమాదం

**నాగర్‌కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

ఎడిటోరియల్




# కత్తులతోనే పొత్తు పొడుపు!

అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది వ్యవధి ఉండగానే తమిళనాడులో ప్రత్యర్థి పార్టీల మధ్య చిట పటలు మొదలైపోయాయి. ఈసారి ఎలాగైనా నిలదొక్కుకుని పార్టీ జెండా రెపరెపలాడించాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉన్నట్టు కనబడుతోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శల జోరుపెంచారు. స్టాలిన్ కూడా అంతే దీటుగా బదులిస్తున్నారు. రెండేళ్ల క్రితం తమను వీడివెళ్లిన అన్నా డీఎంకేతో బీజేపీ చెలిమిని ఖరారు చేసుకుంది. అందుకోసం అమిత్ షా చెన్నై రావటాన్ని చూస్తే రాబోయే పోరులో తమది కీలకమైన పాత్రని ఆ పార్టీ చెప్పదల్చుకున్నట్టు అర్థమవుతుంది. అయితే ఈ సాన్నిహిత్యం ఏమంత సజావుగా లేదని జరుగుతున్న పరిణామాలు చెబుతున్నాయి. కేవలం ఈ చెలిమి కోసం బీజేపీ అన్నామలైని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించి ఆ స్థానంలో నయనార్ నాగేంద్రన్‌ను నియ మించింది. అన్నామలై గత రెండేళ్లుగా డీఎంకే సర్కారుపైకి దూకుడుగా పోతున్నారు. నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆధిపత్య కులాల వోట్లు రాబట్టడంలో, యువతను సమీకరించటంలో ఆయన విజయం సాధించారు. సీట్లయితే రాలేదుగానీ... బీజేపీ వోటు శాతం 11.24 శాతా నికి చేరుకుంది. కానీ ఆ దూకుడు పొత్తు రాజకీయాల్లో చిచ్చు పెడుతుందన్న భయం బీజేపీ అధిష్ఠా నంలో వుంది.

ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం పళనిస్వామిపై అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. అవి వ్యక్తిగత స్థాయికి వెళ్లి పోయాయి. అందుకే ఎన్నికల వరకూ పొత్తు సజావుగా వుండాలంటే అన్నామలైని తప్పించటమే మంచిదని కేంద్ర నాయకత్వం భావించింది. నాగేంద్రన్ అన్నాడీఎంకే నుంచి వచ్చినవారే. జయ సర్కారులో పళని స్వామి, ఆయనా సహచరులు కూడా. 2016లో జయ మరణం తర్వాత నాగేంద్రన్ బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆ మాటెలావున్నా రెండు పార్టీలకూ ఇది ఇష్టం లేని పొత్తే. కొన్ని సీట్లయినా సాధించుకోగలిగితే ద్రవిడ కోటలో పాగా వేశామన్న అభిప్రాయం కలిగించ వచ్చని బీజేపీ ఆశిస్తోంది.

అటు అన్నాడీఎంకే పరిస్థితీ ఏమంత బాగోలేదు. జయ మరణంతో అది అనాథగా మారింది. అంత ర్గత కీచులాటల మధ్య 2021 వరకూ ప్రభుత్వం మనుగడ సాగించినా తర్వాత అది మూడు ముక్క లైంది. పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకేకు అసెంబ్లీ ఎన్నికల్లో 66 స్థానాలొచ్చాయి. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. మొత్తం 39 స్థానాలనూ డీఎంకే కూటమి గెల్చుకుంది. అందుకే అటు బీజేపీకి, ఇటు అన్నాడీఎంకేకు ప్రస్తుత పొత్తు ప్రాణావసరమైంది.సమస్యేమంటే రెండు పార్టీల మధ్యా పొత్తు ఏర్పడినా, అది ఎన్డీయే కూటమిగా ఉంటుందని అమిత్ షా చెప్పినా ఈ చెలిమితో ఇరుపక్షాలూ ఇబ్బంది పడుతున్న వైనం కనబడుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే లేకుండానే తాము 11.24 శాతం వోట్లు రాబట్టుకోగలిగామని బీజేపీ ధీమాగా వుంది. కానీ ఆ పరిస్థితి అన్నాడీఎంకేలో లేదు. అధికారంలో పాలుపంచుకుంటామో, లేదో ఎన్నికల తర్వాతే చెబుతామని షా అంటే... ఎన్నికల్లో పోటీవరకే పొత్తులని పళనిస్వామి ప్రక టించారు. తమిళనాడు రాజకీయ ధోరణులు గమనిస్తే అక్కడ కూటమి ప్రభుత్వాలు ఎప్పుడూ లేవు. పొత్తులున్నా రాష్ట్ర మంత్రివర్గంలో ఏనాడూ జాతీయ పార్టీలకు చోటీయలేదు. ఇప్పుడు కూడా అదే కొనసాగుతుందనుకుంటే తప్ప తమిళ వోటర్లు కనికరించరని పళనిస్వామి, అమిత్ షాలు అనుకుని వుండొచ్చు. అయితే డీఎంకేపై విరుచుకుపడటానికి తగిన ఆయుధాలు లేకపోవటం ఎన్డీయే కూటమికున్న ప్రధాన సమస్య. కాశీకి ప్రత్యేక రైలు నడపటం, కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్, వీణ పెట్టడం ద్రవిడ రాజకీయ ప్రాబల్యంగల తమిళనాడును అంతగా ఆకర్షించినట్టు లేదు. స్టాలిన్ అమ్ములపొదిలో చాలా అస్త్రాలున్నాయి. ముఖ్యంగా ఆయన తమిళుల ఆత్మగౌరవంఅంశాన్ని ముందుకు తెచ్చారు. తమిళులు అనాగరికులని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యా నించటం, అనంతరం క్షమాపణ చెప్పటం ప్రస్తావిస్తున్నారు. బలవంతంగా హిందీ రుద్దాలని చూస్తు న్నారని ఆరోపిస్తున్నారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం నవీన్ పట్నాయక్‌కు సన్నిహి తుడైన తమిళ ఐఏఎస్ అధికారి వీకే పాండ్యన్‌పై బీజేపీ రేపిన దుమారాన్ని గుర్తుచేస్తున్నారు. ఒడిశా ప్రజలపై తమిళు లు పెత్తనం ఎలా చేస్తారని ప్రశ్నించటాన్ని ఎత్తిచూపుతున్నారు. గత పదేళ్లలో తమిళ నాడుకు కేంద్ర నిధులు మూడు రెట్లు పెరిగినా కొందరికి ఏడవటం అలవాటైపోయిందన్న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలనూ ఆయన తనకు అనుకూలంగా మలుచుకున్నారు. తమ వంతు వాటా అడగటం తమ హక్కని, అందుకు ఏడవటం లేదా బానిసత్వం చేయటం చేతకాదని స్టాలిన్ జవాబి చ్చారు. 234 స్థానాలుగల అసెంబ్లీలో గత ఎన్నికల్లో డీఎంకే సొంతంగా 133, మిత్రులతో కలిసి 159 గెల్చుకుంది. 46 శాతం వోట్లు రాబట్టింది.ఇప్పటికైతే తమిళనాట సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు, ఆత్మగౌరవం ప్రధానాంశాలు. గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచటం, సుప్రీంకోర్టు ఆయన్ను మందలించటంతోపాటు వాటిని ఆమోదించినట్టుగా భావించాలని చెప్పటం స్టాలిన్‌కు మరింత శక్తినిచ్చింది.

**సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతేగవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది.**



# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.

కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు.

రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు– పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# చల్లటి కబురు!

భానుడు ఉగ్రరూపం దాల్చే ఏప్రిల్ నెలలోనే ప్రాణం కుదుటపడేలా జూన్‌లో ఆగమించే నైరుతి రుతుపవనాల తీరుతెన్నులు చెప్పడం మన వాతావరణ సంస్థలకు అలవాటు. ఈసారి భారతీయ వాతావరణ విభాగం(ఐఎండీ) ప్రకటించినదాన్నిబట్టి సాధారణ వర్షపాతంకన్నా అధికంగానే వానలు పడొచ్చు. అంతేకాదు... వర్షాభావానికి దారితీసి కరువు కాటకాలకు కారణమయ్యే ఎల్ నినో బెడద కూడా ఉండకపోవచ్చని కూడా ఆ విభాగం తెలియజేసింది. అయితే వాతావరణ స్థితి గతులను అంచనా వేసే మరో సంస్థ స్కైమెట్ మాత్రం 'సాధారణ' స్థాయిలోనే రుతుపవనాలుంటాయని చెబుతోంది. ఈ నెల మొదట్లోనే ఇందుకు సంబంధించిన లెక్కలు ప్రకటించి, సాధారణంకన్నా అధికంగా వర్షాలు పడే అవకాశం 30 శాతం మాత్రమే ఉన్నదని తెలిపింది. నైరుతి రుతు పవనాలు సాధారణంగా జూన్ 1న ప్రవేశించి చకచకా విస్తరించుకుంటూపోయి సెప్టెంబర్ మధ్య కల్లా నిష్క్రమిస్తాయి. దేశ జనాభాలో 42.3 శాతం మందికి జీవనాధారమైన వ్యవసాయం పూర్తిగా రుతుపవనాలపై ఆధారపడి వుంటుంది. అది సక్రమంగా వచ్చి వెళ్తే దేశం కళకళలాడుతుంది. మందగమనంతో అడుగులేస్తే, అంతంతమాత్రంగా ముగిసిపోతే అనేక సమస్యలకు దారితీస్తుంది. మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయం వాటా 18.2 శాతం. అయితే 'వాన రాకడ... ప్రాణం పోకడ ఎవరికీ తెలియద'న్న నానుడి మరిచిపోకూడదు. వర్షపాతం బాగుంటుందన్నా, అది అధికంగా ఉండొచ్చని చెప్పినా దేశవ్యాప్తంగా అన్నిచోట్లా అదే మాదిరిగా ఉంటుందని ఆశించలేం. స్థానిక కాలమాన పరిస్థితులనుబట్టి కొన్నిచోట్ల అధిక వర్షపాతం, మరికొన్నిచోట్ల అవసరమైన దానికన్నా తక్కువగావుండొచ్చు. బ్రిటిష్ వ్యంగ్య రచయిత జెరోమ్ కె. జెరోమ్ ఒక సందర్భంలో చెప్పినట్టు వాతావరణం అనేది ప్రభుత్వం వంటిది. అదెప్పుడూ చెడ్డగానే ఉంటుంది!ఎక్కడో భూమధ్య రేఖకు ఆనుకునివున్న పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడివున్న వర్తమాన వాతావరణ పరిస్థితులు మన రుతుపవనాలను నిర్దేశిస్తాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితలంపై, ముఖ్యంగా దక్షిణమెరికా తీర ప్రాంతంవైపు ఉష్ణోగ్రతలు అధికంగావుంటే గాలిలో తేమ శాతం పెరిగి ఎల్ నినో ఏర్పడి రుతుపవనాలు బలహీనపడతాయి. వర్షాలు లేక కరువుకాటకాలు విజృంభిస్తాయి. ఆ ఉష్ణోగ్రతలు తక్కువుంటే లానినా ఏర్పడి కుంభవృష్టికి దారితీసి వరదల బెడదవుంటుంది. ప్రస్తు తానికి అక్కడ తటస్థ పరిస్థితులున్నాయంటున్నారు.ఒక్కోసారి మన హిందూ మహాసముద్రంపై ఆవరించివుండే మేఘాల స్థితిగతులు, ఆ వాతావరణంలోవుండే గాలి తుంపరలు, మనకుండే అటవీ సాంద్రత వంటివి ఎల్ నినోను ప్రభావితం చేస్తాయి. ఈ కారణంవల్లనే పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో ఏర్పడినా ఒక్కోసారి మన రుతుపవనాలు సజావుగా వచ్చివెళ్తాయి. అందుకే ఎల్ నినో గురించి పట్టించుకోవటం, రుతుపవనాలను ముందుగా అంచనా వేయటం అశాస్త్రీయం అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఎల్ నినోను నియంత్రించే ఇతరేతర పరిస్థితులు అనేకం ఉన్నప్పుడు దాని ఆధారంగా వర్షాల గురించి అంచనా వేయటం వృథా ప్రయాస అని వారి భావన.

వర్షరుతువులో ఏటా వర్షపాత సగటు(ఎల్‌పీఏ) ఎంతవుంటున్నదో లెక్కేయటం ఐఎండీ పని. ఆ సగటు దీర్ఘకాలంలో ఎంతవుందో గణించి, దానికన్నా ఎంత ఎక్కువగా లేదా ఎంత తక్కువగా వర్షాలు పడే అవకాశం వుందో తెలియజేస్తారు. ఎల్‌పీఏను 87 సెంటీమీటర్ల వర్షపాతంగా గణించి, ఈసారి వర్షాలు దీన్నిమించి 105 శాతంవరకూ ఉండొచ్చని అంచనా కట్టారు. నిరుడు మొదట్లో 106 శాతం అధిక వర్షపాతం అంచనా వేయగా, అది 108 శాతం వరకూ పోయింది. ఎల్‌పీఏ 96 శాతంకన్నా తక్కువుంటే సాధారణంకన్నా తక్కువ వర్షపాతంగా లెక్కేస్తారు. 96%–%104 మధ్యవుంటే సాధా రణ వర్షపాతంగా, 104%–%110 శాతం మధ్యవుంటే అధిక వర్షపాతంగా పరిగణిస్తారు. ఐఎండీ 105 శాతంవరకూ ఉండొచ్చని అంచనా వేయగా, స్కైమెట్ మాత్రం 103 శాతానికి పరిమితమైంది. మన దేశంలో సాగుకు యోగ్యమైన భూమిలో 60 శాతంవరకూ వర్షాధారమే. కనుక వర్షాలు సమృద్ధిగా పడితేనే మన సాగురంగం బాగుంటుంది. అందరికీ పనులు దొరికి సుఖసంతోషాలతో వుంటారు. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. వర్షపాతం అంచనాలు సక్రమంగావుంటే ఎక్కడ ఎలాంటిపంటలు వేసుకోవచ్చునో, వేటికి అననుకూలతలు ఏర్పడవచ్చునో తెలుస్తుంది.

రైతులు నష్టపో కూడదంటే ఇలాంటి అంచనాలు ఎంతో అవసరం. కానీ నిర్దుష్టంగా అంచనాలు చెప్పటం అన్ని వేళలా సాధ్యపడకపోవచ్చు. గతంతో పోలిస్తే వాతావరణ విభాగం అంచనాలు మెరుగ్గా ఉంటు న్నాయి. ఆ రంగంలో పెరిగిన సాంకేతికతలే అందుకు కారణం.వర్షాలు సాధారణంకన్నా ఎక్కువుంటాయని వేసిన అంచనాలు చూసి మురిసిపోలేం. ఎందుకంటే కురిసిన వర్షాన్నంతటినీ ఒడిసిపట్టి తాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చుకునే మౌలిక సదుపాయాలు మనదగ్గరుండాలి. తొలకరినాటికల్లా సాగుపనుల కోసం రైతులకు డబ్బు అందు బాటులో వుండాలి. సకాలంలో నాట్లు పడకపోతే పైరు ఎదుగుదల బాగుండదు. భిన్న దశల్లో ఎరువులూ, పురుగుమందులూ దొరకాలి. అన్నిటికన్నా ముందు విత్తనాల లభ్యత సక్రమంగావుండాలి. కల్తీ విత్తనాల బెడద నిరోధించాలి. వీటికోసం ఎలాంటి ముందస్తు చర్యలు అమలు కావాలో, రైతులకు బ్యాంకుల నుంచి రుణసదుపాయాలెలా కల్పించాలో ప్రభుత్వాలు ఆలోచించాలి. రుతుపవనాలు సక్రమంగా ఉండబోతున్నాయని ఐఎండీ ప్రకటించింది కనుక ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళికలు రూపుదిద్దుకోవాలి.

# మణికొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ




**గండిపేట్(క్రైం మిర్రర్):** అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు ఏర్పడుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణను శనివారం సెక్రటేరియట్ కాలనీలో సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. జలమండలి అధికారులు మంచినీటి సరఫరా కేంద్రం నుంచి రాకపోకలకు ఉపయోగించే ట్రక్ డ్రైవర్లు నిర్లక్ష ధోరణితో వాహనాలను ఇష్టానుసారం అతివేగంగా నడుపుతున్నారని ఆ సమయంలో దుర్ఘటనలు జరిగే ఆస్కారం ఎంతైనా ఉందన్నారు. మంచినీటి సరఫఱా కేంద్రం పక్కనే ఉస్మాన్‌సాగర్ నుంచి మీరాలం ట్యాంక్‌కు నీటి సరఫరా చేసే కాండీడ్ లైన్ నుంచి నేరుగా ఒక ఇంచు పైపులైన్ ద్వారా 24 గంటలు నీరు పారుతుందని పట్టించుకునే నాధుడు కరువైనారని, జలమండలి లైన్‌మెన్‌ల హస్త లాఘవంతో వారి ఇష్టానుసారం వేళ పాళా లేకుండా నీటి సరఫరా చేస్తున్నారన్నారు. వీధి దీపాలు పగలు వెలుగుతూ రాత్రి పూట అవసరం ఉన్న చోట్ల అసలు వెలగడం లేదన్నారు. విద్యుత్ శక్తి సరఫరా అవకతవకల కారణంగా విలువైన పరికరాలు దెబ్బతింటున్నవని, వీధి మొత్తంగా అనవసర వైర్లు ఉండి ప్రమాదాలకు తానివ్వొవచ్చునని తెలిపారు. రాత్రి కాగానే ఆకతాయి పిల్లలు ద్విచక్ర వాహనాలతో పాటు అల్లర్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు పెట్రోలింగ్ పెంచాలన్నారు. వీధి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా సఫాయి కర్మచారుల సేవలను ప్రతి రోజూ ఉడవనీయ్యకుండా అధికారులు వేధిస్తూన్నారని పర్యవసానంగా చెత్త చెదారంలతో వీధి మొత్తం అపరిశుభ్రంగా ఉంటుందని వాపోయారు. పుప్పలగూడ పైప్‌లైన్ రోడ్డు వీధి చివర బార్, వైన్స్, హెూటల్ కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. పై అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేందర్ నాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, మాల్యాద్రినాయుడు, బిట్లుగు రాజు, సంఘం శ్రీకాంత్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్‌చారి, చెరుకూరి బాలాజీ, కోడిచెర్ల దేవేందర్, యాలాల కిరణ్, తిరుపతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## వంజరివాడ-1 అంగన్వాడీ సెంటర్ లో పండ్లు,కూరగాయల దినోత్సవం. శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం వేడుకల నిర్వహణ

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల అర్బన్ లో వంజరివాడ-1వ అంగన్వాడీ సెంటర్ లో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత ఆధ్వర్యంలో పండ్లు మరియు కూరగాయల దినోత్సవం మరియు సామాజిక వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత మాట్లాడుతూ స్థానికంగా దొరికే పండ్లు మరియు కూరగాయలు తీసుకువచ్చి వాటిని చూపించి వీటిలో ఏ ఏ విటమిన్ లు దొరుకుతాయి, ఇవి తినడం వలన కలిగే లాభాలను లబ్ధిదారులకు అవగాహణ కల్పించడం జరిగింది. బయట దొరికే జంక్ ఫుడ్స్, చిప్స్, చాక్లెట్స్ తినిపించవద్దు అని ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారు చేసి మాత్రమే పిల్లలకు ఇవ్వాలని అవగాహన కల్పించడం జరిగింది. సామాజిక వేడుకలలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం, 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, 3సం,,లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత, అంగన్వాడీ టీచర్ జ్యోతి, పిల్లలు, తల్లులు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్(క్రైం మిర్రర్):** వేసవి కాలంలో ప్రజలు నీటి కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని సింగపూర్, చెన్నై హైవే పెద్దాపూర్ వ్దద నగరానికి వచ్చే నీటి ప్రాజెక్ట్ డ్యాం పగిలిపోవడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం ఆగిందన్నారు. కానీ గత నెల రోజుల నుంచి కూడా ఐదు రోజులకు ఒకసారి కూడా నార్సింగి గ్రామానికి నీటి సరఫరా సరిగ్గా జరగడం లేదన్నారు. నార్సింగి గ్రామానికి వచ్చే వాటర్ మొత్తం అల్కాపూర్‌కు ట్యాంకర్ల ద్వారా వాటర్ సప్లై చేస్తున్నారన్నారు. జనాలు నీరు లేక అల్లాడిపోతున్నారన్నారు. ఐదు రోజులకు ఒకసారి కూడా నీళ్లు సరిగ్గా రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందకలు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై జలమం డలి అధికారులు వెంటనే స్పందించాలన్నారు. రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా జరగాలన్నారు. నార్సింగి గ్రామానికి నీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం నీటి సరఫరా సక్రమంగా జరగాలని ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

**ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్**

**బండ్లగూడ జాగీరులో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం**




గండిపేట్(క్రైం మిర్రర్): ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చునని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అన్నారు. బండ్లగూడ జాగీరులో శనివారం తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. తలసేమియా అనేది ఒక వ్యక్తిలో వారి తల్లిదండ్రుల నుంచి ఉత్పరివర్తన చెందిన జన్యువులు వారసత్వంగా రావడం వల్ల అభివృద్ధి చెందే ఒక రకమైన రక్త రుగ్మత అన్నారు. తలసేమియాను వారసత్వంగా పొందిన రక్త రుగ్మత తల్లిదండ్రుల నుంచి శిశువుకు బదిలీ చేయబడుతుందన్నారు. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ మొత్తాన్ని తగ్గిస్తుందన్నారు. తలసేమియా రోగులకు తరచుగా వారి పరిస్థితినిక్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం అవుతుందన్నారు. రక్త మార్పిడి ఆలస్యం అయితే లేదా సకాలంలో ఇవ్వకపోతే రోగులకు రక్తహీనత తీవ్రమవుతుందన్నారు. అవయవ నష్టం, వృద్ధి, అభివృద్ధి సమస్యలు, ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరగడం, జీవన నాణ్యత సరిగ్గా లేకపోవడం మొదలైనవి సంభవిస్తుందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సికిల్ సెల్ సొసైటీ వారు సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, లతసురేష్‌గౌడ్, ఎస్ఎంఆర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఏసీఎఫ్ సభ్యులు వినయ్‌రెడ్డి, నదీమ్, సుధాకర్, నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభన్, రాధాకృష్ణ, శ్రీకాంత్, సలినోలు, ప్రసాద్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రదీప్, దీనదయాల్, భాస్కర్‌రావు, శశిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం నీరు, డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు

### రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** వర్షం నీరు రోడ్లపై నిలిచి ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. శనివారం పాత కర్నూల్ రోడ్డు, గగన్‌పహాడ్ ప్రాంతాల్లో నీటి స్తబ్దత కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గత 15 రోజులుగా చాలా పూడిక తీత పదార్ధాలు పడి ఉన్నాయన్నారు. వెంటనే వాటిని తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలి



గండిపేట్(క్రైం మిర్రర్): కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి పాలకూర్ల రవికాంత్‌గౌడ్, రాజేంద్రనగర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ దుద్దు ఆకాష్‌లు అన్నారు. సైబరాబాద్ డీసీపీ వినీత్‌ను కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ఓ పార్టీ కార్యక్రమంలో చేసిన వాఖ్యలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పుగా భావించబడుతున్నాయన్నారు. బిల్డర్లు, ఇండస్ట్రియలిస్టులు ప్రభుత్వాన్ని కూరదోయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనగలరని అన్నారన్నారు. ఆ వాఖ్యల నిజానిజాలు, వీడియో, ఆడియో ఆధారాలతో పాటు సందర్భాన్ని పరిశీలించి బిల్డర్లు, ఇండస్ట్రియలిస్టులు లేదా రాజకీయ నాయకుల ప్రమేయంతో ఏమైనా కుట్ర ఉందా అనే దానిపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఏమైనా చట్ట విరుద్ధమైన కుట్ర లేదా దురుద్దేశం ఉందని తేలితే సంబంధిత చట్టాల కింద చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హిందూజరెడ్డి, సోషల్ మీడియా %వీ%లన్వీనర్ శ్రీహరిగౌడ్, సౌందర్యరాజన్, కప్పర దుర్గేష్, మందుల సైదులు, సాయికిషోర్‌ముదిరాజ్, దుద్దు ఆకాష్, గణేష్, శివకుమార్ తదితరులున్నారు.

## అంజిరెడ్డి రివర్ హాస్పిటల్'లో ఆరోగ్యశ్రీ సేవలకు శ్రీకారం

**పేదలకు ఆధునిక వైద్య సేవలందించడమే లక్ష్యం**

**ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలో అపార అనుభవం**


**హైదరాబాద్ వెళ్లకుండానే సూపర్ స్పెషాలిటీ సేవలు**



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిలో మే 1వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభమవుతున్నాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకం కోసం అవసరమైన ప్రక్రియలన్నీ పూర్తయ్యాయని, మే 1 నుంచి సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వైద్య రంగంలో సేవలందిస్తున్న ఈ ఆసుపత్రి అనేక క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు.ఆసుపత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించిందని, మిర్యాలగూడలో ఈ గుర్తింపు పొందిన మొదటి ఆసుపత్రిగా గుర్తింపు పొందామని చెప్పారు. హృద్రోగ చికిత్సల కోసం మే నుంచి ఆధునిక సదుపాయాలతో కూడిన పరికరాలు, నిపుణులైన కార్డియాలజిస్టులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు అత్యవసర చికిత్సలందించడంలో తమకు విశేష అనుభవం ఉందని, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండానే మిర్యాలగూడలోనే సూపర్ స్పెషాలిటీ సేవలు పొందేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో డాక్టర్లు నవీన్ (ఆర్థోపెడిక్), అనిల్, గురునాథ్ రెడ్డి, శ్రీరామ్ రాజా, ప్రశాంత్, హెచ్ఆర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే సమయంలో ట్రక్ డ్రైవర్లు వేగాన్ని నియంత్రించాలి

గండిపేట్(క్రైం మిర్రర్): అతివేగంగా ట్రక్ డ్రైవర్లు వాహనాలను నిర్లక్ష్య దోరణితో నడుపుతున్నారని దీని వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్‌రావులు అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీలో గల జలమండలి నుంచి నీటి సరఫరా కేంద్రం ద్వారా కొంత మేర ప్రజలు ఉపశమనం పొందుతున్నారన్నారు. ఇక్కడ నుంచి నీటిని తీసుకోని వెళ్లే సమయాన తిరిగి వచ్చే సమయాన సంబంధిత ట్రక్ డ్రైవర్లు నిర్లక్ష్య దోరణితో వాహనాలను ఇష్టానుసారంగా అతివేతంగా నడుపుతున్నారన్నారు. ఈ సమయంలో దుర్ఘటనలు జరిగే ఆస్కారం ఉందన్నారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ రామకృష్ణకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆయన స్పందిస్తు డ్రైవర్‌లకు వెంటనే వాహనాలను అదుపులో పెట్టి నడపాలని హెచ్చరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుద్దోలు బాబు, మాల్యాద్రినాయుడు, బిట్లుగు రాజు, సంఘం శ్రీకాంత్, సుమనళిని, భానుచందర్. జై రామ్, కోడిచెర్ల దేవేందర్, యాలాల కిరణ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు నీరు అందక అల్లాడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు

## నియోజకవర్గంలో నీటి సరఫరా చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

## బుద్వేల్‌లోని జలమండలి కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



గండిపేట్(క్రైం మిర్రర్): వేసవి కాలం ప్రారంభంలోనే ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నా జలమండలి అధికారులు ఏమి తెలియనట్లు ప్రవర్తించడం దారుణమైన విషయం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బుద్వేల్‌లోని జలమండలి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో నీరు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేతకాని ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వం పాపపు కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తే నిజంగా చాలా బాధాకరమైన విషయమన్నారు. కనీసం ప్రజలకు త్రాగడానికి మంచినీరు లేక ఈ రోజు అనేక ప్రాంతాలలో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, బండ్లగూడ మున్సిపాలిటీ,నార్సింగి మున్సిపాలిటీ అనేక ప్రాంతాలలో మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాన్ని, అధికారులకు ఎటువంటి పట్టింపు లేకుండా నిర్లక్షయంతో ప్రజలను వదిలేస్తున్నారన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కూలీనాలి చేసుకునే ప్రజలకు సరైన సమయంలో నీరు వదలక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ చిన్న చిన్న మరమ్మత్తు పనులు కూడా చేయలేని పరిస్థితిలో జలమండలి అధికారులు ఉన్నారన్నారు. నిధులు లేవని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రాజేంద్రనగర్‌లో భూములు అమ్మి ఆదాయం తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నియోజకవర్గం ప్రజలకు సరైన నీరు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఏం చేస్తున్నారని సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తూ కనీసం ప్రజలకు సరైన త్రాగునీరు అందించని ఈ ఎమ్మెల్యే మనకెందుకు అని అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని అధికారులను కోరారు లేనిపక్షంలో రానున్న రోజుల్లో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజుభూపాల్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్‌రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, టి.అంజన్‌కుమార్,కొమురయ్య, కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీశంకర్, కోరని సదానంద్, భీమార్జున్‌రెడ్డి, మహాలింగంగౌడ్, బొక్క బాల్‌రెడ్డి, ఎస్.విజయ్‌కుమార్, కాడేం సుధాకర్, జోగి రవి, రాచూరి రాజశేఖర్, సోల్కర్‌రెడ్డి, ఎన్.జగన్, డి.లక్ష్మీనారాయణ, అడికే రాజు, సత్యనారాయణ, జి.బాబురావు, అడికే జనార్ధన్, సులిగె వెంకటేష్, కిరణ్‌చారి, నాగేష్‌యాదవ్, హరికిషన్, జి.రవికాంత్‌రెడ్డి, ఎస్.విటల్, బండారి బాలకృష్ణ, బుచ్చిరెడ్డి, భిక్షపతియాదవ్, సందీప్‌ముదిరాజ్, వల్లూరి శ్రీనివాస్, కోరని క్రాంతి, వినయ్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, రావుల జగన్, మురళీధర్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, పాండుయాదవ్, బొమ్మరాజు నర్సింహ్మా, మధుసూధన్‌రెడ్డి, నర్సిరెడ్డి, రాకేష్‌గౌడ్, పద్మావతి, ఉమాఅల్లాల, అనురాధ, ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



## అగ్నిమాపక ఫైర్ మెన్ ఆర్ అనిల్ కుమార్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అగ్నిమాపక ఫైర్ మెన్ ఆర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈనెల 14 నుండి ఏప్రిల్ 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కేజీబీవీ విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటి నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎలా అప్రమత్తంగా ఉండాలో, అగ్ని ప్రమాదం నుండి ఎలా బయటపడాలో డెమో ద్వారా నిర్వహించి సూచించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఫైర్ గ్యాస్ ను ఉపయోగించి మంటలను ఏ విధంగా అదుపులోకి తీసుకురావచ్చో సూచించారు. అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కలిగి ఉండటం వల్ల విద్యార్థులు, సిబ్బంది సురక్షితంగా ఉంటారన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఆర్ అనిల్ కుమార్, డి నరేష్, పి ప్రసాద్, ఎం నరేష్, ఎన్ భాగ్య నాయక్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు సేఫ్టీ మోకుపై అవగాహన



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో కల్లుగీత కార్మికులకు తాటి చెట్టు పై నుండి తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలో ఎక్సైజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ మొకుపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ పోలీస్ శాఖ వారు విచ్చేసి సేఫ్టీ మోకులను బిగించి తాటి చెట్టు ఎక్కించి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులు తాటిచెట్టు పై నుండి పడి మృతి చెంది ప్రాణాలు కోల్పోతున్నారని ఉద్దేశాన్ని గమనించి గీత కార్మికుల సేఫ్టీ కోసం త్వరలోనే ప్రభుత్వం సేఫ్టీమోకులను అందించనున్నాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేఫ్టీ మోకులను వినియోగించుకుని ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, ఎస్ఐ శంకర్, గీత కార్మికులు,గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్ డా. రావుల మాధవరెడ్డి

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కర్నాటి మోహన్ కుటుంబానికి రాజీవ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు ట్రస్టు సభ్యులు ఎంఏ ఖయ్యూం, నల్ల నరసింహ చేతుల మీదుగా శనివారం మృతుని భార్య కర్నాటి చంద్రిక కు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలకు రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అందజేసిన ఆర్థిక సహాయాన్ని మృతుని పిల్లల విద్యాభ్యాసమునకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోశిక నరసింహ, గోశిక వినయ్ కుమార్, గోశిక రవి, గుర్రం పాండురంగ, కడవేరు వెంకటేశం, గోశిక ప్రభాకర్, కర్నాటి శ్రీశైలం, గోశిక నరసింహ, గోశిక అంజయ్య, మృతుని కుటుంబ సభ్యులు కర్నాటి నరసమ్మ, కర్నాటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం





## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ లు సందర్శించి శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యం వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... తడిసిన ధాన్యంను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే రాగల మూడు రోజులు వర్షం సూచనలు ఉన్నందువల్ల రైతులు తమ ధాన్యపు రాశులను టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా కప్పుకొని జాగ్రత్త పడాలని సూచించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ... తెచ్చిన ధాన్యాని కి సరిపడా టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడం వలన ఈ అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత

## పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి సోమవారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరు కాలాలు కష్టపడి రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నదని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రభుత్వం రైతుల అవసరాల కోసం అనేకమైన మెలకువలు చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయంమని,రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంద అన్నారు.అదేవిధంగా సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాంరెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘనంగా సన్మానం

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనా రెడ్డి లు నూతనంగా నియామకమైన సందర్భంగా శనివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి లకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, సేవాదళ్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగు రమేష్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దళితరత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం





**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో దళితరత్న అవార్డు అందుకున్న వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గుండుమల్ల నర్సింలు దళిత యువశక్తి యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి అలాగే పరిగి మండలానికి చెందిన ఉపాధ్యాయులు లక్మాపూర్ శ్రీనివాస్ స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం వికారాబాద్ జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్, జిల్లా నాయకులు వెంకట్ రాములు,పూడూరు మండల ఏపీఎం గుండుమల్ల బందయ్య,పిఆర్టియు జిల్లా కార్యదర్శి ఎన్.వెంకట్ ప్రసాద్, స్వేరో జిల్లా కార్యదర్శి సాల్వే డ్ వెంకట్, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ఉపాధ్యక్షులు దూలకాడి మొగులయ్య, తాలూకా అంబేద్కర్ స్వేరో సంఘాల ప్రచార కార్యదర్శి తుప్పలి వెంకట్ రాములు, అంబేద్కర్ యువజన సంఘాల సలహాదారు గుండుమల్ల చిన్న నరసింహులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కె.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# టార్పాలిన్ కవర్ల కొరకు కలెక్టర్ కు వినతి

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నకు నూతనంగా 1000 టార్పాలిన్ కవర్ల కొరకు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో టార్పాలిన్ కవర్ల కొరత ఉండడం వలన రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినప్పుడు ధాన్యానికి సరిపడా టార్పాలిన్ కవర్లు లేకపోవడంతో అకాల వర్షం వచ్చినప్పుడు రైతులు తమ ధాన్యాన్ని నష్టపోవాల్సివస్తుందని తెలిపారు. వెంటనే స్పందించి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నకు సుమారు 1000 టార్పాలిన్ కవర్లు అందించవలసిందిగా ఈ సందర్భంగా వారు కలెక్టర్ ను వినతి పత్రం ద్వారా కోరారు. అదేవిధంగా గోనె సంచుల కొరత లేకుండా ధాన్యానికి సరిపడా గోనె సంచులు అందించాలని కోరారు. అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి విరారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ లు ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిది

### కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ సూచించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడపూర్ మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు కీర్తిశేషులు పరిగి గాలయ్య భార్యకు పరిగి అంజిలమ్మకు 24 వేల రూపాయలు విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. పరిగి నియోజక వర్గంలోనీ ప్రజలకు ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే పరిగి ఎంఎల్ఏ డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి అట్టి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,నర్సింలు,అంజయ్య,నరేష్,తుకారాం,తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన : చింతల దామోదర్ రెడ్డి



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో చౌటుప్పల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి శనివారం సందర్శించారు. అనంతరం సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తున్నందున రైతులు తమ ధాన్య రాశులపై టార్పాలిన్ కవర్లు కప్పుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలు రావడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో మట్టి పోయించమని సంఘ అధ్యక్షుడిని రైతులు కోరారు. వెంటనే స్పందించి మట్టి పోయించవలసిందిగా కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై రమేష్, ఇంచార్జ్ అనిల్, రైతులు పాల్గొన్నారు.



# ఛలో హైదరాబాద్ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ ని విజయవంతం చేయండి...

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (%ఖఖీ%) రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ గారి పిలుపు మేరకు, ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ప్లీనరీ సమావేశం జరగబోతుంది. ఈ ప్లీనరీ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని ,25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు డిమాండ్ చేసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ ,మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు రవిచంద్ర చౌహాన్, పెళ్ళూరి విజయ్ కుమార్,రెడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు , రాచమల్ల ఉమా యాదవ్ రాష్ట్ర కార్య దర్శి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ, మేరీ, యాకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చందన లో ఘనంగా కాన్వొకేషన్ డే వేడుకలు




**పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుదాం**

**ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు**

**పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి**

**పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాలలో శనివారం పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి యూ.కే.జీ. పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికేట్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ... చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రేపటి ఉత్తమ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం మన ముఖ్యమైన విధి అని పేర్కొన్నారు. పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు.



అనంతరం చందన స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ... తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విద్యార్థులు నిశితంగా పరిశీలించి వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. ముఖ్యంగా వార్తాపత్రికల ను కొని చదివే అలవాటు తల్లిదండ్రులు నిత్యం పాటించాలని తెలిపారు. మారుతున్న కాలానుగుణంగా వస్తున్న వైజ్ఞానిక మార్పులను తాము నేర్చుకొని తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం యూ.కే.జీ. పూర్తి చేసుకున్న 45 మంది విద్యార్థినీ, విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికేట్ లను కార్యక్రమ ముఖ్య అతిథి, ప్రిన్సిపల్, డైరెక్టర్ ల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188



## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీతకు ఘన సన్మానం

బాలానగర్, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్) : ఇటీవల జరిగిన ఓ సంగీత ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఎమ్.జె. పరంజ్యోతిని శనివారం తన కార్యాలయంలో బాలనగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు అభినందించి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ చూపి మంచి పేరు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీతను సన్మానించడం ఒక గౌరవంగా పరిగణించ బడుతుందని పేర్కొన్నారు. ఈ అవార్డును సాధించిన వ్యక్తి ఒక ప్రత్యేకమైన ఘనత సాధించాడని భావిస్తారని ఈసందర్భంగా అన్నారు. రానున్న భవిష్యత్తులో పరంజ్యోతి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.





# అకాల వర్షం.. తడిసిన వరి ధాన్యం..

## బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: అకాల వర్షంతో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మ్యాచర్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు . బ్యాంకు అకౌంట్లు, ఓటీపీ లు, భూమి పట్టా పాస్ పుస్తకాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా తూకమైన ధాన్యం బాధ్యతను ఆయా కొనుగోలు కేంద్రాలు వహించాలని అన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యానికి డబ్బులు కూడా రైతులకు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం పై కప్పడానికి టార్పాలిన్ ఇవ్వడంతో పాటు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.



# మనసు కదిలించింది..! కన్నీటి పర్యంతం..!

### తన్నీరు కళ్ళలో కన్నీరు..!

### చిన్నారి ఆవేదన మాటలకు చలించిన హరీష్ రావు..!

### చిన్నారిని ఓదారుస్తూ కంటతడపెట్టిన హరీష్ రావు..!



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 19: మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేటలో విద్యార్థుల కోసం “భద్రంగా ఉండాలి భవిష్యత్తులో ఎదగాలన్న” అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఓ చిన్నారి తన ఆవేదనను చెబుతూ అందరికీ కంటతట పెట్టించింది. తండ్రి చనిపోయాడు తన బాధ్యతలన్నీ తల్లి ఎంతో కష్టపడి చూసుకుంటుందని చిన్నారి సాత్విక అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసి కన్నీరు పెట్టుకుంది. దీంతో అక్కడే ఉన్న హరీష్ రావు చిన్నారిని అక్కున చేర్చుకుని ఆ అమ్మాయిని ఓదార్చడంతోపాటు కంటతడి పెట్టుకున్నారు. ఆవేదనకు లోను కావద్దని తాను అన్ని విధాల అండగా ఉంటానని చిన్నారి సాత్వికకు హరీష్ రావు భరోసానిచ్చారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకు ఆ చిన్నారిని పక్కనే కూర్చోపెట్టుకొని ఎంతో మనోధైర్యాన్ని కల్పించారు.

## ఐకేపీ సెంటర్ లో రైతు ఆకస్మిక మృతి

**క్రైమ్ మిర్రర్ మద్దిరాల:** ఐకెపి సెంటర్ ధాన్యం పోగుచేస్తూ ఆకస్మికంగా రైతు మృతి చెందిన సంఘట ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళ్తే నూతనకల్ మండలం పరిధిలోని ఎర్రపహాడు ఐకెపి సెంటర్ లో మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన ఈదులకంటి బిక్షం రెడ్డి, ధాన్యాన్ని తరలించి వర్షానికి తడుస్తాయని ఆరబోసిన ధాన్యాన్ని పోగుచేస్తూ ఆకస్మికంగా కుప్పకూ లాడు. గమనించిన కుమారుడు అనిల్ వెంటనే నూతనకల్ కు తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్ చెప్పారు తెలిసింది.కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు లేమి కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ కోసం టెంట్ మంచినీటి సౌకర్యాలు కల్పించకపోవడంతో రైతులు ఎండలు పనిచేసి మృతి చెందాడని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

## అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



మందమర్రి టౌన్ ఏప్రిల్ 19 క్రైమ్ మిర్రర్: ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రయోగంతో ప్రారంభమైన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రయాణం, ఏప్రిల్ 19, 1975 నుండి 2025 నాటికి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, సింగరేణి ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్రో 50 సంవత్సరాల విశిష్ట ప్రయాణాన్ని గుర్తుచేసే ఈ సన్నివేశాన్ని విద్యార్థులకు ప్రేరణగా మలచుకోవాలనీ అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంపొందించేందు కోవాలనితెలిపారు. అక్టోబర్ 4 నుండి 10 వరకు జరిగే ప్రపంచ అంతరిక్ష వారోత్సవం 2025 యొక్క థీమ్ “లివింగ్ ఇన్ స్పేస్”. అంతరిక్షంలో జీవితం ఎలా సాధ్యమవుతుందో విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ వారోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారానారూ. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల లో అంతరిక్ష పరిశోధనపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించిన విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## అభయ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

### సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో అభయ పౌండేషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు, సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకు బాలచందర్ శిక్షణ కేంద్రానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగు బాలకృష్ణ, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, చిలువేరు పాలా అంజయ్య, గునిగంటి రాజు,దూసరి వెంకటేష్ గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండా శ్రీకాంత్ గౌడ్, రిపోర్టర్ సింగం కృష్ణ,యువజన కాంగ్రెస్ కార్యదర్శిలు ఉప్పల నాగరాజు, కొండా నవీన్ గౌడ్, శికిలామెట్ల శివప్రసాద్, బానోతు కిరణ్ నాయక్, ఈసం శివ, అభయ ఫౌండేషన్ సభ్యులు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పది

## బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ



సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఉత్తమ సేవలు అందించినప్పుడు ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు లభిస్తుందని గణం నర్సింహ్మా కురుమ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం లోని కుర్మగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సవంతో 8 మంది విద్యార్థులు గురుకుల ఎగ్జామ్స్ రాయగ ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ ఆ పాఠశాల ఉపాధ్యాయులు వంశీకృష్ణ, జ్యోతి లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని, సామజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల మోజులో పడి అనేకమంది పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఉన్నంతమైన చదువులు చదివిన వారు ఉంటారని మంచి బోధన ఉంటుందని ఈ సందర్భంగా గణం నర్సింహ్మా కురుమ అన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలలో పనిచేస్తున్న మేధావి వర్గం అంతా, రాజకీయాలలో ఉన్నంత స్థానంలో ఉన్నవారు అందరు కూడా ఆనాడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిన వారు అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు రాచకొండ శ్రీను. కందాల నరసింహ, నీల లింగస్వామి, అంగన్వాడీ టీచర్ నీళ్ల వసంత, అంగన్వాడి ఆయా రామచంద్రమ్మ, రాములమ్మ, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాలపై అవగాహన.




కోదాడ: ఏప్రిల్ 19(క్రైమ్ మిర్రర్ ): తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ నిర్వహించు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శనివారం కోదాడ శ్రీ శ్రీ గ్యాస్ ఇండస్ట్రీ గోడౌన్ నందు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక సిబ్బంది శ్రీశ్రీ గ్యాస్ గోడౌన్ నందు ఉన్న సిబ్బందులకు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను ఫైర్ సేఫ్టీ డెమో ద్వారా ఎలా ఎదుర్కోవాలి ఫైర్ సేఫ్టీ వస్తువులను వినియోగించాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు ఎం. శ్రీనివాసరావు, విజయ్ కుమార్ విజయ్ కుమార్ , ప్రకాష్, శ్రీనివాస్, వెంకన్న లు పాల్గొన్నారు.



# అందుబాటులోకి శ్రీవారి సేవా టిక్కెట్లు

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి సుప్రభాతం, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. శనివారం ఈ ఉదయం 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా టికెట్లు- అందుబాటులోకి వచ్చాయి. సేవలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు- పొందొచ్చు. ఇక, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల జులై నెల కోటాను సోమవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. జులై కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు ఏప్రిల్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత దర్శనం ఆదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటు-లోకి రానున్నాయి.


# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

## ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు

## ఎన్నికను బహిష్కరించిన వైకాపా.. మేయర్ రేసులో పీలా శ్రీనివాస్

### అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్

**విశాఖపట్నం,(క్రైమ్ మిర్రర్):** విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి




రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు.

అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ- మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా.. డిప్యూటీ- మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ- మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ పక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# పెళ్లి వేడుకకు వెళ్లివస్తుండగా దాడి

## చెక్ చేస్తున్న సమయంలో చేయిచేసుకున్న సైనికులు

### ఇగ్నో ప్రొఫెసర్ ఆరోపణలపై సైన్యం విచారణ

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** జమ్మూకశ్మీర్‌లో వాహనాల తనిఖీ సమయంలో కొందరు సైనికులు తనపై దాడి చేశారని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు ఆరోపించారు. దీనిపై భారత సైన్యాధికారులు విచారణ చేపట్టారు. రాజౌరీ జిల్లాలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ఇగ్నోలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లియాఖత్ అలీ మరికొందరితో కలిసి ఒక వివాహ వేడుకకు హాజరై కలకోట్‌కు తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్మీ సిబ్బంది తనపై దాడి చేశారని అలీ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'నా కుటుంబంలోను ఎంతోమంది సైన్యంలో ఉన్నారు. అందుకు నేను ఎంతో గర్వపడతాను. కానీ, ఈ రోజు జరిగిన ఘటన ఆ గౌరవాన్ని తగ్గించింది. వారు నా గుర్తింపుకార్డును చూపించమన్నారు. అది చూపించేందుకు కారు దిగుతున్న నాపై అనూహ్యంగా దాడి చేశారు. వారి ఆయుధాలతో నా తలపై కొట్టి గాయపరిచారు. దీనికి వాళ్లు నాకు క్షమాపణ కూడా చెప్పలేదు. సైన్యం మన దేశానికి గర్వకారణం. నాకు న్యాయం జరగాలి' అని ప్రొఫెసర్ పేర్కొన్నారు. తన తలకు ఆరుకుట్లు పడినట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెల్లడించారు. దీనిపై ఆర్మీ అధికారులు స్పందించారు. ఉగ్రవాద కదలికలపై సమాచారం అందడంతో సైనిక సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని వెల్లడించారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు- పేర్కొన్నారు. అయితే, తనిఖీ సమయంలో ఆ వ్యక్తి విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి ఆయుధాలు లాక్కునేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిబ్బందితో గొడవ పడినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు- తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనను పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మీని కోరారు. జమ్మూకశ్మీర్ భాజపా మాజీ అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా దీనిపై స్పందించారు. మన దేశంలో చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. దాడి ఎవరు చేసినా వారు తగిన పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని ప్రొఫెసర్‌కు హామీ ఇచ్చారు.

# తమిళంలో వైద్య విద్యాకోర్సులు

## ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం వెల్లడి

**చెన్నై,(క్రైమ్ మిర్రర్):** త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇలీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సదయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. ఎగ్మోర్‌లోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రానికి ప్రజాదరణ పెరుగుతోందని, మదురై, సేలం, కోవై ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు- ఆయన తెలిపారు. తమిళ మీడియంలో ఎంబీబీఎస్ పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నదే సీఎం స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మూడేళ్ళ క్రితమే వైద్యవిద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను తమిళంలో తర్జుమా చేసే పక్రియను తమిళనాడు -టె-స్టబుక్స్ సొసైటీ- పూర్తిచేసిందని తెలిపారు. ఈ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో 7.5శాతం రిజర్వేషన్ కోటాలో చదువుకుని ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య విద్యార్థులు ఐదేళ్ళ పాటు- తమిళ మాధ్యమంలో చదవడంలో పలు సమస్యలున్నాయని, వాటిని సడలించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు- మంత్రి వివరించారు. ముదల్వర్ మెడికల్ షాపుల్లో మందులకు కొరత ఏర్పడినట్లు- మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో మరో ఆరు వైద్యవిద్యా కళాశాలలను కొత్తగా ఏర్పాటు- చేసేందుకు అనుమతి కోరుతూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోవున్న అన్ని వైద్యవిద్యా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారని, రాయపురం స్టాన్లీ వైద్య కళాశాలలో మాత్రమే ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయలేదన్నారు.

# పార్టీలో కోటరీ అన్నది లేనేలేదు

## విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ వైవి

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** సిట్ విచారణ తర్వాత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేయడం కలకలం రేపుతోంది. అయితే, సాయిరెడ్డి వ్యాఖ్యలకు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు.. పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదో రకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో కోటరీ ఉందా.. లేదా..? అసలు కోటరీ నడిపిందెవరో ఆయనకు తెలియదా..? అని నిలదీశారు.. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు నాయకులతో, అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు అని స్పష్టం చేశారు.. కోటరీ ఉందో లేదో ఆయనకే తెలియాలన్నారు. ఇక, పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పిందఅని ప్రశ్నించారు. నంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పోయానని ఆయనే చెబుతున్నాడు.. అసలు మా పార్టీలో నంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు.. రాబోయే రోజుల్లో కూడా ఉండదని.. మా పార్టీలో 1 నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్ రెడ్డే అని స్పష్టం చేశారు.

# తిరుమల పవిత్రతను కాపాడండి

## చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు

## ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి

## స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపుఈవో



**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు- పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ- డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

## జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ల స్టేషన్

## గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి సమీక్ష

**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత



చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు- ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ వ్యవస్థకు కొత్త జీవం

## టిజీటిఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కోట రవికుమార్

తెలంగాణ ప్రభుత్వం అండతో, రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చన్న సారధ్యంలో మందడుగేస్తాం..

భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటాం...వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు...రెవెన్యూ ఎక్స్ పర్ట్ కే. వెంకటేశ్వరరావు

విధులను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి...వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎండీ నవాబ్ పాషా

ఆత్మగౌరవంతో ముందడుగు వెయ్యండి...ఫ్రీలాన్స్ జర్నలిస్టు వనం నగయ్య

చట్టాలను పుర్తిగా అవపోసన పట్టాలి...మాజీ తహసీల్దార్ అదిరాజు సీతారామ రాజు

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) :** రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యాయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో... శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం నూతన %=ా=% చట్టం, %+ూా%ల విధులు, బాధ్యతలు, అవగాహన అనే అంశంపై గరికె ఉపేంద్ర రావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, భద్రాది జిల్లాతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా... %ు+ూా% ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, రెవెన్యూ చట్టంపై అనుభవం ఉన్న ప్రముఖులు %ఖ%. వెంకటేశ్వరరావు , ఆదిరాజు సీతారామరాజు, సీనియర్ జర్నలిస్ట్ వనం నాగయ్య, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి మనందరం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, వారి రాష్ట్ర బృందం, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సారధ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు, ప్రభుత్వం అండతో భూ భారతి చట్టం విజయవంతం చేద్దామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అండతో, రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చన్న సారధ్యంలో మందడుగేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటామని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. గత పాలనలో ఆత్మ గౌరవాన్ని చంపుకుని ప్రజా ప్రభుత్వం పాలనలో రెట్టించిన ఆత్మగౌరవంతో రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు పూర్వ విఆర్వోలు అంతా ఆనందంగా ఉన్నారని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం నిబంధనల మేరకు పని చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల చైర్మన్ లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉద్యోగలు అంతా ఐక్యంగా కలిసి ప్రభుత్వ లక్ష్యం కోసం పనిచేస్తామని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని రెవెన్యూ ఎక్స్ పర్ట్ కే. వెంకటేశ్వరరావు అన్నారు. 1954, 55 కాస్రా పహణీలు 1981లో మార్పులు చేశారని వెంకటేశ్వరరావు తెలియజేశారు. విధులను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాజీ విశ్రాంత ఎంపీడీఓ ఎండీ నవాబ్ పాషా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని విధులతో పాటు వ్యక్తిగత ఆరోగ్యాన్ని కుటుంబాన్ని కాపాడుకోవడంలో పూర్వ విఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని నవాబ్ పాషా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పూర్వ వీఆర్వోలు ఆత్మగౌరవంతో ముందడుగు వేయాలని ప్రిలాన్స్ జర్నలిస్ట్ వనం నగయ్య సూచించారు. అవినీతి మరకలు అంటకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గం నిర్దేశాలను పాటించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని వనం నాగయ్య సూచించారు. చట్టాలను పూర్తిగా అవపోసన పట్టాలని మాజీ తహసీల్దార్ అదిరాజు సీతారామ రాజు సెమినార్లో తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు ఏమాత్రం అనుమానాలకు తావు లేకుండా వ్యవస్థలోకి వచ్చేందుకు ఆప్షన్లు ఇవ్వాలని కోరారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించి చట్టం విజయవంతంగా ముందుకెళ్లేలా ప్రతి ఒక్కరు క్రమశిక్షణగా పని చేయాలని వారు సూచించారు. జిపిఓలుగా గ్రామస్థాయిలో భూ భారతి చట్టం లో ప్రాథమిక క్రియాశీలక అధికారులుగా జిపిఓలు ప్రత్యేకంగా కార్యాచరణతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడంతో జిపిఓలుగా గ్రామస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అసోసియేట్ అధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, మహిళా అధ్యక్షురాలు తాటి ఇందిరమ్మ, కొమరం కృష్ణవేణి, వసంత భాయి, శ్రీవాణి, పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కాక శ్రీను, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే జానిమియా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ధరావత్ భాస్కర్, రాష్ట్ర నాయకులు వజ్జా రామారావు, కిషోర్, బంక కృష్ణయ్య, వాంకుడోత్ వెంకన్న, మక్కాల శ్రీనివాస్, వివిధ ప్రాంతాలకు చెందిన వీఆర్వో లు పాల్గొన్నారు.



# ఎండల తీవ్రత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలి

మందమర్రి టౌన్ ఏప్రిల్ 19 క్రైమ్ మిర్రర్:ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతున్న అధికారులు మాత్రం ప్రాంతాలవారీగా కార్మికులను విభజిస్తూ, కార్మికుల పట్ల వివక్షను చూపించడం దుర్మార్గమని ఏరియా జియం స్పందించి,ఎండల తీవ్రత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలనీ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలోని సివిక్ మాస్టర్ పాయింట్ వద్ద సిఐటియు ఇచ్చిన పిలుపులో భాగంగా సివిక్ కార్మికులతో నిరసన నిర్వహించారు. సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదాన్ని అధికారులే పాటించక పోగా, ప్రాంతాలవారీగా కార్మికులను విడగొడుతూ వివక్షను పాటించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెంలో, ఇతర ప్రాంతాలలో గత పది రోజుల నుండి పని వేళలు మార్చినప్పటికీ శ్రీరాంపూర్, మందమరి ఏరియాలో మాత్రం అందుకు విరుద్ధంగా, పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా ప్రశ్నిస్తుందన్నారు.ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మొత్తుకుంటున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదన్నారు.కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకు. పని వేళలు మార్చినంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులు చిన్న చూపు చూస్తున్నారు.ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు.ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలి.ఇప్పటికైనా ఏరియా జిఎం స్పందించి కార్మికుల ఆరోగ్య దృశ్య పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరారు. లేనియెడల కాంట్రాక్టు కార్మికులందరిని ఐక్యం చేసి జిఎం ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలకు కూడా పిలుపునిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ,చంటి, దేవేందర్,రమేష్,రాయమల్లు,దేవి,లక్ష్మి,అనిత తదితరులు పాల్గొన్నారు.

# గెట్ కళాశాల బిల్డింగ్ పై నుంచి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య...

కోదాడ: ఏప్రిల్ 19( క్రీమ్ మిర్రర్): చిలుకూరు మండలం పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాల థర్డ్ ఇయర్ చదువుతున్న బీటెక్ విద్యార్థిని బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. విద్యార్థినీ వివరాలు మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పరిధిలోని పగడపల్లికి చెందిన కృష్ణవేణి చిలుకూరులోని గేట్ ఇంజినీరింగ్ కళాశాల లో చదువుతోంది. ఈ నేపథ్యంలోనే ఇవాళ తెల్లవారుజామున కృష్ణవేణి కళాశాల భవనంపైకి ఎక్కి అక్కడి నుంచి దూకడంతో తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు కృష్ణవేణి ఉగాది సెలవులకు ఇంటికి వెళ్లి తిరిగి వారి స్వగ్రామం నుంచి కళాశాలకు ఏప్రిల్ 18 తారీకు శుక్రవారం సాయంత్రం కృష్ణవేణి వారి తల్లి తో కళాశాలకు వచ్చారు.తల్లితో కలిసి రాత్రి హాస్టల్లోనే గడిపింది. అనంతరం తెల్లవారుజామున తల్లి రూంలో ఉండగానే కళాశాల భవనం పైకి వెళ్లి అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది . కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు చిలుకూరు ఎస్సై రాంబాబు తెలిపారు.



# బిసిల వెన్నువిరిచన చంద్రబాబు

## వైకాపా బిసి విభాగం సదస్సులో సజ్జల



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసిల వెన్ను విరిచిన ఘనుడని, జగన్ హయాంలోనే వారికి న్యాయం జరిగిందని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బిసి విభాగ సమావేశం శనివారం జరిగింది. మహాత్మా జ్యోతిభాపూలే, మాజీ సిఎం వైఎస్ఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతపురంలో హత్యకు గురైన కురుబ లింగమయ్యకు సంతాపం ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సజ్జల మాట్లాడుతూ.. సామాజికంగా జగన్ బిసిలకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. కూటమి పార్టీలు మాత్రం వారి ఆత్మ గౌరవాన్ని కాలరాస్తున్నాయని తెలిపారు. కూటమి దౌర్భాగ్య పాలనపై బిసిలు తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు నియంతృత్వ విధానాలతో ఆర్గనైజ్డ్ నేరాలు చేస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని తెలిపారు. బిసి మేయర్‌ను పదవి నుండి తప్పించారని పేర్కొన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలకు గురిచేస్తున్నారని, బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ.. కూటమి పాలనలో అణగారిన వర్గాలపై అరాచకాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. బిసిలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా చూస్తే.. జగన్ వెన్నెముకలా భావించారని తెలిపారు. బిసిసెల్ వర్కింగు ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ మాట్లాడుతూ.. కూటమి పార్టీలకు బిసిల సత్తా ఏమిటో చూపించాలని తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. పూలే ఆశయాలను జగన్ కొనసాగించారని తెలిపారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి మోసాలను బయటపెట్టాలని కోరారు. మాజీ డిప్యూటీ- సిఎం ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో బిసిలు ఆత్మగౌరవంతో బతికారని, నేడు భయంతో బతుకుతున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల తర్వాతే లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని కోరుతున్న పేద ప్రజలు



పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ న్యూస్ : డాటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పుగా నమోదు చేసిన ప్రజాపాలన దరఖాస్తులు, ప్రజాపాలన కేంద్రం ద్వారా వచ్చిన దరఖాస్తులు, గ్రామ సభల ద్వారా వచ్చిన దరఖాస్తులను అన్నింటిని క్రోడీకరించి ఇందిరమ్మ ఇండ్ల ఫోటో %ఝుజ్ఞబతీఅఅస్త్ర% చేసిన తర్వాతే లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు. ఇవేమి పట్టించుకోకుండా ఏవిధంగా అధికార యంత్రాంగం లబ్ధిదారుల జాబితా ఏవిధంగా విడుదల చేస్తుందని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.ఈ నెల 21 వరకు ఇందిరమ్మ కమిటీలు అర్హుల పేర్లు ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే గత సంవత్సరం వివిధ పథకాలు అమలు కోసం నిర్వహించిన ప్రజాపాలన సభలలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకుంటే, Data Entry Operator% లు నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పుగా ఎంట్రీ చేశారు. దీంతో పెద్ద ఎత్తున చాలా మంది పేద ప్రజలు In eligible అయ్యారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించారు. జనవరి 26 నుండి ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులు, ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, %వీూణూ% కార్యాలయాలలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించాలనే ఆదేశాలు ఉన్నాయి.జనవరి 18 న మంత్రులు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. Data Entry Operator% లు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజాపాలన దరఖాస్తుల Data తప్పుగా ఎంట్రీ చేయడంతో ఫోటో Capturing సర్వే లో చాలా మంది పేర్లు రాలేదు. జనవరి 21 నుండి 24 వరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలలో ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులు, గ్రామ సభల ద్వారా వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అధికారులు తెలపడం గమనార్హం. అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఏవిధంగా చేపడుతారో...? వేచి చూడాల్సిందే...!

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.